# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 20 డిసెంబర్ 2024 | ■ 8 పేజీలు




## అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ■ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్




# కన్నుకుట్టి ఎసరుపెట్టి..!

## మట్టి కోసం గుట్ట మాయం



ప్రభాత సమాచారం
ముథోల్

- ముథోల్‌లో యథేచ్ఛగా మొరం తవ్వకాలు
- మాయమవుతున్న గుట్టలు
- కొంతమంది అధికారులు, మొరం వ్యాపారుల మిలాఖత్
- నిబంధనలకు విరుద్ధంగా దందా
- కన్నెత్తి చూడని రెవెన్యూ శాఖ..

మట్టి మాఫియా చెలరేగిపోతోంది. పగలు.. రాత్రిళ్లు తేడా లేకుండా రెచ్చిపోతోంది. మాఫియా కన్నేసిన కొండలు.. గుట్టలు మాయమవుతున్నా.. అధికారులు కన్నెత్తి చూడటంలేదు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతున్నా అధికారులు అటువైపు చూడటంలేదు. కొంత మంది అక్రమార్కులకు ప్రజాప్రతినిధులు, అధికారుల అండ ఉండటంతో అధికారులు గంతలు కట్టేసుకున్నారా అంటే తవ్వకాలు జరుగుతున్న తీరును బట్టి అర్థం చేసుకోవచ్చు. నిత్యం లారీలు, టిప్పర్లు రయ్, రయ్ మంటూ ప్రధాన మార్గాల్లోనూ పరుగులు పెడుతున్నా.. అధికారులకు కనిపించడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముథోల్ నియోజవకర్గంలోని మచ్కల్, బ్రహ్మంగావ్, రూవ్వి తదితర గ్రామాల్లో నెలల తరబడి మొర్రం తవ్వకాలు జరుగుతున్నాయి. అరకొర అనుమతులతో భారీగా తవ్వకాలు జరుగుతున్నా.. తమకేమీ సంబంధం లేదన్నట్లుగా మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు వ్యవహరిస్తున్నారు. కొంతమంది అధికారులతో మిలాఖత్‌తో అయి వారి పేర్లు చెప్పుకుంటూ ప్రతీరోజు అక్రమ రవాణా చేస్తున్నారు. మరికొంత మంది వారికి ముడుపులు ముట్టచెబుతూ దందాను కొనసాగిస్తున్నట్లు సమాచారం.

### బాసర ఆలయ అభివృద్ధిని

## పనులు వేగవంతం చేయండి

■ వ్యవసాయ ఆధారితమైన ముథోల్ నియోజకవర్గంలో అగ్రికల్చర్ కళాశాలను ఏర్పాటు చేయాలి..

■ గుండెగాం గ్రామానికి పునరావాసాన్ని కల్పించాలి ■ అసెంబ్లీలో ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్

దేశంలోనే ప్రసిద్ధి గాంచిన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ముథోల్ తాలూకాలో నెలకొని ఉండగా, అమ్మవారి అభివృద్ధిని వేగవంతం చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రస్తావించారు. గతంలో 50 కోట్లు మంజూరై వెనక్కి వెళ్ళగా, ప్రస్తుతం 42 కోట్లు మంజూరయ్యాయని, అభివృద్ధి ప్రారంభించి రాబోయే 2027 సంవత్సరం పుష్కరాలలోపు పూర్తి చేయాలన్నారు. దాతల రూపంలో పలువురు ఐదు కోట్ల వరకి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఉన్న నియోజకవర్గంలో 60 ఎకరాల భూమి అందుబాటులో ఉందని దీంట్లో వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అగ్రికల్చర్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. 6000 ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా బ్రహ్మేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌ను రూ. 80 కోట్లతో నిర్మిస్తే, గత పాలకుల నిర్లక్ష్యంతో ట్రాన్స్ఫార్మర్లు, పరికరాలు దొంగలు దోచుకెళ్లారని, సాగునీరు అందక ఆ ప్రాంత రైతులు వెనుకబడుతున్నారనీ వీటికి నిధులు ఇవ్వాలని కోరారు.



## మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో పులి సంచారం



### కేంద్ర మంత్రి అమిత్‌షా

## వ్యాఖ్యలపై నిరసన

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా దిష్టి బొమ్మల దహనం**

భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై భారత పార్లమెంట్‌లో అవహేళన చేసి, కించపరుస్తూ అహంభావ పూరిత వాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో దహనం చేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ దళిత జాతికి షా బేషరుతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0 పథకంలో ఎంపికైనం దున ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ఏరియల్ సర్వే నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్-వరంగల్‌తో కలిసి సర్వేను ప్రారంభించారు.

### సమగ్ర మాస్టర్ ప్లాన్ కోసం

## డ్రోన్ ఏరియల్ సర్వే



# సంఘవిద్రోహ శక్తులకు దూరంగా ఉండండి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాయఎస్పీ డీవీ. శ్రీనివాస రావు - పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు**





**బెజ్జూర్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో బెజ్జూర్ మండలంలోని నాగవల్లి గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా పేద ప్రజలకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు, యువతకు వాలీబాల్ కిట్లను మరియు వైద్య శిబిరాన్ని నిర్వహించి , ఉచితంగా మందులను సరఫరా చేశారు. అసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ముఖ్య అతిథి గా హజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బెజ్జూర్ మండలంలోని నాగవల్లి, దొడ్డి గూడ, మోగవెల్లి గ్రామ ప్రజలు, పటేళ్లు సార్ మేడిలు సుమారు 300 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అన్ని విభాగాలలో నిపుణులైన విజేత హాస్పిటల్ కౌటాల వైద్యుల బృందం సహాయంతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసి ప్రజల సాంస్కృతి సంప్రదాయాలంటే తనకు ప్రత్యేక అభిమానమని, ప్రజల సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం ఒక అన్న లాగా కుటుంబ పెద్దలాగా పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకే పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని తెలియజేసారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ప్రజా శ్రేయస్సును ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఆదివాసి గ్రామస్తులకు, మహిళలకు పోలీసులపై ఉన్న సదాభిప్రాయాన్ని, ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందేలా గ్రామస్తుల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. మారుమూల ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధికి చాలా దూరంగా బ్రతుకుతున్న ఆదివాసీలను అభివృద్ధి మార్గం వైపు పయనించేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఎస్పీ తెలిపారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తమ గ్రామంలో కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరడమైనది. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి ప్రజలు తమ ప్రశాంతమైన జీవితాన్ని శాంతి యుత వాతావరణంలో గడిపేలాగా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. చదువు, క్రీడల్లో ప్రతిభ కలిగిన యువకులను ప్రోత్సహించడానికి, పోలీస్ శాఖ అలాగే ప్రభుత్వం తోడుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీసు అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించడం జరుగుతుంది అని గ్రామ ప్రజలకు తెలియజేశారు. గ్రామాల్లోని యువత బాగా చదువుకొని మంచి ఉద్యోగాల్లో చేరి, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని, తమ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం అక్కడ పాల్గొన్న ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పి రామానుజం, కౌటాల సిఐ రమేష్, బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్, విజేత హాస్పిటల్ కౌటల వైద్యుల బృందం, పటేళ్లు, సార్ మెడీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సెంట్రల్ బ్యాంక్ అధికారులతో కలెక్టర్ సమావేశం

**ఆదిలాబాద్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**




జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కో– ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, జిల్లా లెవెల్ టెక్నికల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో మాట్లా డారు. రుణాలు, రికవరీ తదిత అంశాలపై చర్చించారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలించిన కలెక్టర్

## అర్లి (టి)లో గ్రంథాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**



భీమ్ పూర్ మండలం లోని ఆర్లి టీ , నిపాని గ్రామాలలో గురువారం సర్వేయర్లు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మొబైల్ యాప్ ద్వారా వివరాలు నమోదు చేస్తున్న తీరును పరిశీలించి సర్వే గడువులోగా పూర్తి చేయాలని, అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం ఆర్లి టీ గ్రామ పంచాయితీ కార్యాలయం ప్రక్కన గల గ్రంథాలయ కార్యాలయాన్ని గురువారం జిల్లా పాలనాధికారి ప్రారంభించి, గ్రంథాలయం లో ఉన్న పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా ఊహాశక్తి , సృజనాత్మకత పెరుగుతుందని, పుస్తకాన్ని చదివినప్పుడు మెదడు ఆ దృశ్యాలను ఊహిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవాలని కలెక్టర్? సూచించారు. ఆర్లి టీ లో బస్ స్టాఫ్ ఏర్పాటు చేయాలని, సాయంత్రం పాఠశాల నుండి ఇంటికి వెళ్లేందుకు విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని తెలపగా, వెంటనే ఆర్టీసీ డియం తో మాట్లాడుతూ అర్లి టీ గ్రామం లో విద్యార్థుల కొరకు సాయంత్రం వేళల్లో బస్ స్టాఫ్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం సబ్ కలెక్టర్‌కు వినతి



**కాగజ్‌నగర్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ప్రెస్ క్లబ్ లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రింట్ , ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా కు వినతి పత్రం అందజేశారు. ప్రెస్ మీట్లు , యూనియన్ మీటింగులు, లేక ఏవైనా విలేకరులు ఎదుర్కుంటున్న సమస్యల గురించి చర్చించుకుందా మంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఎస్పీఎం యాజమాన్యం పట్టణంలోని హనుమాన్ మందిరం పక్కన గల పాత మున్సిపాలిటీ కార్యాలయంలో కొంత భాగం ప్రెస్ క్లబ్ కొరకు కొన్నాళ్ళు కేటాయించింది కానీ కాగజ్ నగర్ విలేకరుల దురదృష్టమో లేక ఇంకేదో ఆ ప్రెస్ క్లబ్ శిథిలావస్థకు చేరడంతో ఎస్పీఎం యాజమాన్యం స్వాధీనం చేసుకుని కూల గొట్టడం జరిగింది.అప్పటి నుండీ విలేకరుల ఐక్యతా లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ విలేకరి ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు విలేకరులను సంఘటితం చేయలేక పోయారు. ఈ మధ్య రతన్ అను ఒక యువ విలేకరి ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ చేపించి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు విలేకరులను సంఘటితం చేసి ప్రెస్ క్లబ్ కొరకు స్థలము భవన నిర్మాణానికి కావలసిన నిధులను సమకూర్చాలని గురువారం కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా కు విలేకరులందరిని తీసుకెళ్లి వినతి పత్రం ఇవ్వగా విలేకరుల సమస్యలు శ్రద్ధగా విన్న సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా సానుకూలంగా స్పందించి త్వరలో కాగజ్ నగర్ లో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రతన్ కుమార్ , గౌరవ అధ్యక్షులు పల్లవి వెంకన్న , ప్రెస్ క్లబ్ సభ్యులు ఎన్ . సతీష్ కుమార్, యూసుఫ్ ఖాన్, ఈర్ల సునీల్, ముక్కసిర్ హుస్సేన్, అర్షద్ అలీ, నిరంజన్, అహ్మద్ పాషా, రాజు , నాగేష్ , నరేందర్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అవార్డులు సాధించిన అధికారులను అభినందించిన కలెక్టర్

**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
జాతీయస్థాయిలో అవార్డులు సాధించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లో అభినందించారు. ప్రశంసా పత్రం, జ్ఞాపికలను కలెక్టర్ చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో జిల్లా పేరును నిలబెట్టిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. జిల్లాకు రెండు విభాగాల్లో జాతీయ స్థాయి అవార్డులు రావడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. మున్ముందు మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. అవార్డులు అధికారుల పనితీరుకు కొలమానమని తెలిపారు. కాగా నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గణపతి మహిళా స్వయం సహాయక బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమీకృత వ్యవసాయ క్షేత్రానికి, ఉపాధి హామీ పథకంలో భాగంగా అధిక పని దినాలు కల్పించినందుకు గాను పెంబి మండలం ఇటిక్యాల గ్రామ ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు, ఉపాధి హామీ కూలీల అవార్డులు లభించాయి. ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఎం ఎం. విజయలక్ష్మి, కొండాపూర్ గ్రామ గణపతి స్వయం సహాయక మహిళా సంఘం సభ్యురాలు నవాత్ లక్ష్మి, నిర్మల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు నేరెళ్ల ఉమ, వివోఏ దానిమెల సుజాత, అడ్డిగ బోసు, ఆర్.సంతోష్ కుమార్, పి. నర్సయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలి






## ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం

**ఆదిలాబాద్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్‌లో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పోలీస్ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరంలో కాలంలో పెండింగ్‌లో ఉన్న పూర్తి కేసులను విచారణ చేసి బాధితులకు న్యాయం చేసే విధంగా కోర్టులలో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో నేరాల అదుపుకు నూతన పోలీసు సిబ్బందిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ పెట్రోలింగ్, గస్తీ, రాత్రి సమయాలలో బీట్ పద్ధతిని ఉపయోగిస్తూ, బ్లూ కోర్ట్, దయల్ 100 సిబ్బందిని వినియోగిస్తూ, ఆర్థిక నేరాలను కట్టడి చేయాలని సూచించారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ, గంజాయి, పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, మహిళలపై జరిగే నేరాలపై చర్చించి సూచనలు చేశారు. కోర్టు డ్యూటీ అధికారులతో ప్రతి శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేసి కోర్టులలో జరిగే విచారణ పద్ధతిని,కేసుల ప్రస్తుత స్థితిగతులను పర్యవేక్షించాలని అన్నారు. ఈ నెలలో జిల్లాలో జరిగిన మూడు కేసులలో నేరస్తులకు జీవితకాల శిక్ష పడటం లో కీలక పాత్ర పోషించిన పిపిలు సంజయ్ వైరా గ్రే, మేకల మధుకర్ లను జిల్లా ఎస్పీ శాలువాతో సత్కరించి,అభినందించారు. అదేవిధంగా సీఈఐ ఆర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా పలు సందర్భాల్లో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు 28 మొబైల్ ఫోన్ లను తిరిగి వారికి అందజేశారు. డీఎస్పీలు పోతారం శ్రీనివాస్,ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేంద్ర, సిఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

# బోథ్ బస్టాండ్ పరిరక్షణకు కృషి

## ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి



**బోథ్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని అన్యాక్రాంతమవుతున్న బస్టాండ్ పరిసరాలను ప్రభుత్వ ఆస్తుల రక్షణకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని వాటిని రక్షించడానికి చర్యలు చేపడుతున్నామని ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో బస్టాండ్ కి ప్రహరీ గోడ లేకపోవడం ప్రయాణికులకు పార్కింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని వాటిని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క దృష్టికి, రవాణా శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే గురువారం బస్టాండ్ డిజిటల్ మ్యాప్ ఆధారంగా ప్రహరీ కోసం కొలతలు సేకరించారు. బస్టాండ్ లో రాత్రి సమయంలో ఇబ్బందిగా ఉందని లైటింగ్, మంచినీరు, పశువులు రాకుండా ఉండేందుకు చర్యలు చేపడతామన్నారు.

# అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాజార్షి షా - సర్వేను పరిశీలించిన కలెక్టర్



**భీంపూర్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించి అర్హులను గుర్తించి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. గురువారం జిల్లాలోని భీంపూర్ మండలంలో పర్యటించిన ఆయన పలు గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను పరిశీలించారు. ఇందులో భాగంగా ఇందూర్ పల్లి గ్రామస్తులకు చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రగ్గులు, స్వెట్టర్లు, మఫ్లర్ లను పంపిణీ చేశారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వారు చలి తీవ్రతకు స్పందించి ఇందూర్ గ్రామ ప్రజలకు రగ్గులు స్వెటర్లు మఫ్లర్లు పంపిణీ చేసినందుకు వారిని అభినందించారు. అంతకుముందు ఇందూరు పల్లి గ్రామానికి వెళ్లిన కలెక్టర్ కు గ్రామస్తులు సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ ఈ ఏడాది ఆదిలాబాద్ జిల్లాలో చలి తీవ్రత అధికంగా ఉందని, ఉత్తరాది నుంచి వీస్తున్న చలిగాలులతో చలి తీవ్రత పెరిగిందని,అల్పపీడన ద్రోణి తీరం దాటడం తో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపారు. కొద్దిరోజుల పాటు చలి తీవ్రత ఇలాగే కొనసాగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించిందని అన్నారు. దట్టంగా కమ్మేసే పొగమంచు, అతి శీతల పవనాల నేపథ్యంలో వృద్ధులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతేనే బయటకు రావాలని, శీతాకాలం లో వచ్చే అనారోగ్య సమస్యల నుండి రక్షించుకోవాలని గ్రామస్తులను కోరారు. ఇందులో భాగంగా మండలం అర్లిటికి వెళ్లిన కలెక్టర్ గ్రామస్తులు మంచి అలవాట్లను అలవర్చుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పొగాకు, తంబాకు, గుట్కా లాంటివి తిని ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని, అందుకు గ్రామం లో ఉన్న సమస్యల పై ప్రతిపాదనలు పంపాలని ఎంపీడీఓ ను ఆదేశించారు. ఇందులో జిల్లా వైద్యాధికారి నరేందర్,ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షుడు సమీయుద్దీన్, మాజీ జడ్పీటీసీ సుధాకర్, మెడికల్ ఆఫీసర్లు, తహసీల్దార్ నలంద ప్రియ, ఎంపీడీఓ, గ్రామ పటేల్ దాదా రావు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా భరోసా టీం

# చట్టాలపై అవగాహన




**బెజ్జూర్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణ లో బిబ్రా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో బాల బాలికలకు భరోసా టీం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భరోసా టీం ఇంచార్జ్ ఉమెన్ ఎస్సై తిరుమల మాట్లాడుతూ బాల బాలికలకు అత్యాచార బాధితులు భరోసా సెంటర్ ను ఎలా ఆశ్రయించవచ్చు వారికి భరోసా సెంటర్లో లభించే సదుపాయాలు మరియు సేవల గురించి వివరించడం జరిగింది. బాలబాలికలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో ఎలా ముందుకు వెళ్లాలో వివరించడం జరిగింది. ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులను గురించి అవగాహన కల్పించడం జరిగింది. మొబైల్ ఫోన్స్ ద్వారా ఉండే లాభాలు, నష్టాలు గురించి తెలియజేశారు. భరోసా సెంటర్ లీగల్ అడ్వైజర్ బాలబాలికలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్, పోక్సో చట్టం గురించి మరియు చట్ట ప్రకారం అమల్లో ఉన్న శిక్షణ గురించి బాల్య వివాహ నిరోధక చట్టం గురించి, మహిళలపై హింస, ఈవ్టీజింగ్, సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్లను ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా జిల్లాలోని బాధిత మహిళలకు అండగా భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. భరోసా నెంబర్ 8712670561, ఆసిఫాబాద్ సబ్ డివిజన్ షీ టీం నెంబర్ 87126 70564, కాగజ్నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు సిబ్బంది షీ టీం సభ్యులు భరోసా టీం సిబ్బంది పాల్గొన్నారు.

# 'గల్ఫ్ బోర్డు సంక్షేమ బోర్డు అమలు చేయాలి'

**జన్నారం, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న వలసదారుల సంక్షేమం కోసం ప్రతి ఏటా రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిఅమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని గల్ఫ్ సంక్షేమ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమన్న అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల చిరకాల వాంఛ గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడంలో విఫలమైందని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం 216 జీఓ విడుదల చేసి డిసెంబర్ 2023 తర్వాత గల్ఫ్ లో చనిపోయిన కొందరు గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందజేసినప్పటికి పూర్తిగా న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని అన్నారు. తెలంగాణ వలసదారుల కష్టాలను గుర్తించి పక్క రాష్ట్రాలు అమలు చేస్తున్న విధానాలు ఇక్కడ కూడా తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జ్ ఎరుకల రాజు గౌడ్, రాష్ట్ర కోశాధికారి అమర కొండ మల్లేష్, దుబాయ్ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ అలీమ్, బార్ దుబాయ్ కోఆర్డినేటర్ కూనారపు రమేష్, ధర్మాజీ సత్తెన సురేష్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.





## ఆటపాటలతో ధూంధాం.. సమ్మెకు కళాకారుల సంఘీభావం

**ఆదిలాబాద్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
కలెక్టరేట్ ఎదుట సమగ్రమైన శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులు చేపడుతున్నటల్ సమ్మె కొనసాగుతోంది. బుధవారం నాటికి ఈ సమ్మె తొమ్మిదవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ధూమ్ దాం కళాకారులు తమ సంఘీభావ ప్రకటించారు.ఏ. అశోక్ ఆధ్వర్యంలో కళాకారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తమ కళా ప్రదర్శనతో ఉద్యోగులను ఉత్తేజపరిచారు. చాలీచాలని వేతనాలతో ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను పాటల రూపంలో వ్యక్తపరిచారు. సీఎం వెంటనే స్పందించాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కళాకారులు లక్ష్మణ్ ఆశన్న, దత్తు, కబీర్దాస్, విలాస్, అశోక్ పాల్గొన్నారు. అలాగే దీక్షలకు ఎంఈఓ కంటె నర్సయ్య, వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

## సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు



**ముథోల్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలంలోని ఆయా గ్రామాల్లో సీసీ రోడ్డుపనులు, మురికి కాల్వల నిర్మాణాలకు రూ.37 లక్షలు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ముథోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగారేడ్డి తెలిపారు. గురువారం ముథోల్ ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలాఅభివృద్ధికి మాజీఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన సిఎం, ఇంచార్జి మంత్రి సీతక్క, మాజీఎమ్మెల్యే నారాయణ రావు పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టులు సిగ్గుచేటు




**ఇంద్రవెల్లి, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
మాల మహానాడు ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మాల మహానాడు నాయకులను ముందుస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి వాగ్మారే కామరాజ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మారిన అదే తీరు కొనసాగుతోందన్నారు. మాల మహానాడు నాయకులను ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని అన్నారు. గత ప్రభుత్వ వైఖరినే ఈ ప్రభుత్వం కూడా అనుసరిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు రాజేశ్వర్, నాయకులు భామ్నె శ్రీరామ్, మాస్కే రాజవర్దన్, సోన్ కాంబ్లే సూరజ్, తదితరులు ఉన్నారు.

# అమ్మవారి గుడి అభివృద్ధిని పనులు వేగవంతం చేయండి

## అసెంబ్లీలో ముథోల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే రామారావ్ పటేల్



**ముథోల్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
దేశంలోనే ప్రసిద్ధి గాంచిన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ముథోల్ తాలూకాలో నెలకొని ఉండగా, అమ్మవారి అభివృద్ధిని వేగవంతం చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రస్తావించారు. గతంలో 50 కోట్లు మంజూరై వెనక్కి వెళ్ళగా, ప్రస్తుతం 42 కోట్లు మంజూరయ్యాయని, అభివృద్ధి ప్రారంభించి రాబోయే 2027 సంవత్సరం పుష్కరాలలోపు పూర్తి చేయాలన్నారు. దాతల రూపంలో పలువురు ఐదు కోట్ల వరకి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఉన్న నియోజకవర్గంలో 60 ఎకరాల భూమి అందుబాటులో ఉందని దీంట్లో వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అగ్రికల్చర్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. 6000 ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా బ్రహ్మేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ను 80 కోట్ల రూపాయలతో నిర్మిస్తే, గత పాలకుల నిర్లక్ష్యంతో ట్రాన్స్ఫార్మర్లు, పరికరాలు దొంగలు దోచుకెళ్లారని, సాగునీరు అందక ఆ ప్రాంత రైతులు వెనుకబడుతున్నారనీ, తక్షణమే వీటికి నిధులు ఇవ్వాలని కోరారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టు లక్ష్యం 14,000 ఎకరాలకు సాగునీరు కాగా, సీసీ లైనింగ్ పూర్తి చేయకపోవడంతో కేవలం 5000 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుందని, 50 కోట్ల రూపాయల నిధులు ఇచ్చి, సీసీ లైనింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 28వ ప్యాకేజీ కోసం నిధులు ఇచ్చారని, 50,000 ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ ప్యాకేజీ పనులు పది సంవత్సరాల కాలంలో ఏమాత్రం ప్రగతికి నోచుకోలేదన్నారు. తాలూకా వ్యాప్తంగా 310 చెరువులు కాగా, 120 చెరువులకు మిషన్ కాకతీయ ద్వారా బాగు చేశారని, మరో 190 చెరువుల మరమ్మత్తులకు నిధులు ఇవ్వాల్సిందిగా కోరారు. పల్సికర్ రంగారావు ప్రాజెక్టు ద్వారా గుండె గాం వాసులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఇకనైనా తక్షణ పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారని, తక్షణమే సంబంధిత శాఖ మంత్రి జీవో జారీ చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బైంసా ఏరియా ఆసుపత్రికి 100 పడకల నుంచి 150 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని కోరారు. సంబంధిత శాఖ మంత్రులు సానుకూలంగా స్పందించారు.

# ముధోల్‌లో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



**ముథోల్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్క ర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను నియోజకవర్గ కేంద్రమైన ముధోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు .భారత రాజ్యాంగం తో దేశంలో కోట్లాది మంది అణగారిన వర్గాల గొంతుగా మారి అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన విశ్వ జ్ఞాని బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు. దేశంలో నెంబర్ 2 నేత అని చెప్పుకునే అమిత్ షా అవమానకర రీతిలో వాక్యాలు చేయడం దురదృష్ట కరమనివారు అన్నారు. వెంటనే ఆయన వాక్యాలు వెనక్కి తీసుకుని భారత జాతికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అమిత్ షా క్షమాపణలు చెప్పని యెడల దేశ వ్యాప్తంగా భాజపాకు తీవ్ర ప్రతిఘటన తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు, విట్టల్ కాంబ్లే, ప్రకాష్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగారెడ్డి,ప్రేమ్ నాథ్ రెడ్డి,నాజిమ్, అప్రోజ్ ఖాన్,ఎజాజ్,శ్రీనివాస్ గౌడ్,సురేందర్ రెడ్డి, డి.ప్రసాద్ ,ఆశోక్, నగేష్ ,దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం : మాల సంఘం




**ఆదిలాబాద్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
గ్లోబల్ మాదిగ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆదిలాబాద్ మాల సంఘం తీవ్రంగ ఖండిస్తున్నట్లు మాల సంఘం అధ్యక్షుడు కొప్పుల రమేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఒకే కులానికి అంటే మాదిగ కులానికి మద్దతు ప్రకటించడం సరైనది కాదన్నారు. దళిత జాతికి సంబంధించిన అన్ని కులాలకు సరైన న్యాయాన్ని జరిగేలా ముఖ్యమంత్రి ఆలోచించాలన్నారు. అలాగే పార్లమెంటు సమావేశంలో హెూం మంత్రి అమిత్ షా బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తాను మాట్లాడిన మాటను వెనక్కి తీసుకోవాలని అలాగే క్షమాపణ కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న, మెట్టు ప్రహ్లాద్, సింగర్ అశోక్, పాశం రాఘవేంద్ర, మల్లన్న ఉన్నారు.

## జాతీయ స్థాయి క్రీడాపోటీల్లో రాణించాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం



**ఇంద్రవెల్లి, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
క్రీడలతో శారీరిక మానసిక దృఢత్వం లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం అన్నారు. గురువారం ధన్నోర (బి) గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత సెల్ ఫోన్ లకు దూరంగా ఉంటూ క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడల్లో రాణించిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలానికి అనుగుణంగా మారుతూనే క్రికెట్, వాలి బాల్, హాకీ, టెన్నిస్ లాంటి అటలను ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ నిర్వహకులు పాషా, మాజీ సర్పంచ్ సుంగు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జితేందర్,మసూద్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి







**ఆరోగ్య అలవాట్లను అలవరుచుకోవాలి**
**చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**
**పొగాకు, తంబాకు, గుట్కా లాంటివి తినకూడదు**
**అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ**
**ఇందూర్ పల్లి గ్రామస్తులకు రగ్గులు, స్వెట్టర్లు,**
**పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)** గురువారం భీమ్ పూర్ మండలం లోని ఇందుర్ పల్లి గ్రామం లోని గ్రామస్తులకు ఇండియన్ డెంటల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో రగ్గులు, స్వెట్టర్లు, మఫ్లర్ లను జిల్లా పాలనాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్తులకు అందజేశారు.

అంతకుముందు ఇందూరు పల్లి గ్రామానికి జిల్లా పాలనాధికారి మొదటిసారిగా వచ్చినందున గ్రామస్తులు సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తులు, గ్రామస్తులకు రగ్గులను పంపిణీ చేసి గ్రామస్తుల నుద్దేశించి మాట్లాడుతూ ఈ ఏడాది అదిలాబాదు జిల్లాలో చలి తీవ్రత అధికంగా ఉందని, ఉత్తరాది నుండి వీస్తున్న చలిగాలులతో చలి తీవ్రత పెరిగిందని, అల్పపీడన ద్రోణి తీరం దాటడం తో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయాని అన్నారు. కొద్దిరోజుల పాటు చలి తీవ్రత ఇలాగే ఉండబోతున్నదని వాతావరణ శాఖ ప్రకటించిందని, దట్టంగా కమ్మేసే పొగ మంచు, అతి శీతల పవనాల నేపథ్యంలో వృద్ధులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతేనే బయటకు రావాలని, శీతాకాలం లో వచ్చే అనారోగ్య సమస్యల నుండి రక్షించుకోవాలని గ్రామస్తులను కోరారు. భీంపూర్ మండలం అర్లిటిలో 8 డిగ్రీలు ఉందని తెలిపారు. గ్రామస్తులు మంచి అలవాట్లను అలవరుచుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పొగాకు, తంబాకు, గుట్కా లాంటివి తిని ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని, గ్రామస్తులంతా ఒకటిగా ఉండి ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని, అందుకు గ్రామం లో ఉన్న సమస్యల పై ప్రతిపాదనలు పంపాలని ఎంపిడిఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి నరేందర్, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షులు సమీయుద్దీన్, మాజీ జడ్పీటీసీ సుధాకర్, మెడికల్ ఆఫీసర్లు, తహసీల్దార్ నలంద ప్రియ, ఎంపిడిఓ, గ్రామ పటేల్ దాదారావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నూతన డైట్ చార్జీల ప్రకారమే భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులందరికీ నూతన డైట్ చార్జీల ప్రకారమే భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో సంక్షేమ శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులందరికీ ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా భోజనాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భోజనానికి నాణ్యమైన కూరగాయలను, సరుకులను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులంతా నిరంతరం వసతి గృహాలను సందర్శిస్తూ, విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పెంచిన డైట్ చార్జీల మెనూ లిస్ట్ ను ప్రతి హాస్టల్ లో ప్రదర్శించాలన్నారు. విద్యార్థులందరికీ అన్ని పూటలా మెనూ ప్రకారం మాత్రమే భోజనాన్ని అందించాలన్నారు. వంట సిబ్బందికి శిక్షణలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డి ఈ ఓ రామారావు, సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీ కొట్టిన కారు..

# మహిళ దుర్మరణం

**ఉట్నూర్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)** ఉట్నూర్ ఎక్స్ రోడ్‌లో గురువారం సాయంత్రం ఆటోను కారు ఢీ కొన్న ప్రమాదంలో మహిళ మరణించింది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉట్నూర్ మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళ పత్తి కూలీలు నాగపూర్ గ్రామం లో పత్తిఏ-రడానికి వెళ్ళారు.సాయంకాలం తిరిగి ఆటోలో వస్తుండగా కారు వెనుక నుంచి ఆటో ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో లో ప్రయాణిస్తున్న బాణావత్ రేణుక బాయి(45)కి బలమైన గాయం తగడడంతో,మృతి చెందింది. మరో ఇద్దరికి గాయాలయ్యాయి.

# పక్కాగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే





### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)** ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని భాగ్యనగర్ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సర్వేయర్లు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్న తీరును పరిశీలించారు. మొబైల్ యాప్ లో నమోదు చేసిన వివరాలు దరఖాస్తుదారుల వాస్తవ వివరాలతో సరిపోయాయా లేదా అన్నది గమనించి, అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, దరఖాస్తుదారుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి సమాచారాన్ని సేకరించి మొబైల్ యాప్ లో పొందుపరచాలని తెలిపారు. దరఖాస్తుదారులు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫొటోతో పాటు వారి ఫొటోను, స్వంత ఇల్లు అయితే నిర్ధారిత డాక్యుమెంట్లు కానీ, ఇంటి పన్ను చెల్లించిన రసీదు లను యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. సొంత ఇల్లు నిర్మించుకునేందుకు దరఖాస్తుదారు చూపిన స్థలం, దాని డాక్యుమెంట్లను యాప్ లో పొందుపర్చాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఈ నెలాఖరులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులంతా విద్యకు, క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలి



**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)** విద్యార్థులంతా విద్యకు, క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ పోటీల ముగింపు వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈనెల 16 వ తేదీ నుంచి నేటి వరకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు పతకాలను, కప్పులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడా పోటీల్లో విజయం సాధించకపోయినప్పటికీ, పోటీల్లో పాలుపంచుకోవడం కూడా గొప్ప విషయమని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడలను తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. క్రీడల ద్వారా మానసిక శారీరక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. క్రీడల్లో అందించు పలు ధ్రువీకరణ పత్రాలు భవిష్యత్తులో ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కలిగి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎసిఈజి పద్మ, జిల్లా ఒలంపిక్స్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ శ్యాముల్, ఎస్ జి ఎఫ్ రవీందర్ గౌడ్, సెక్రటరీ విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### ట్రాన్స్ జెండర్లు గౌరవప్రదంగా

## వైద్య సేవలను పొందాలి



**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)** ట్రాన్స్ జెండర్లు గౌరవప్రదంగా వైద్య సేవలను పొందాలని జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ ల ప్రత్యేక మైత్రి క్లినిక్ ను అధికారులు, క్రాస్ జెండర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ట్రాన్స్ జెండర్ వివక్షరహిత వైద్య సేవలను పొందేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మైత్రి క్లినిక్లను ఏర్పాటు చేసిందన్నారు. ట్రాన్స్ జెండర్లందరూ ఈ మైత్రి క్లినిక్ ల ద్వారా తమ గుర్తింపు కార్డులతో వైద్య సదుపాయాల్ని పొందవచ్చునని అని తెలిపారు. ప్రతి ఒక ట్రాన్స్ జెండర్ ట్రాన్స్ జెండర్ గుర్తింపు కారు ్డను పొంది, ప్రభుత్వ అందించు అన్ని రకాల లబ్ది పొందాలన్నారు. ఈ గుర్తింపు కార్డులను పొందేందుకై ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాన్స్ జెండర్ లకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే 155326 హెల్ప్ లైన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమరెడ్డి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, నిర్మల్ సిడిపిఓ నాగమణి, ఏ సిడిపిఓ నాగలక్ష్మి, ట్రాన్స్ జెండర్లు, వైద్యశాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అటవీశాఖ కార్యాలయం ఆఫీస్ ఎదుట ఆదివాసీల ఆందోళన



**ఆదిలాబాద్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)** వన్యప్రాణులకు వేటారని అమాయక ఆదివాసీలను అటవీ శాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు గోడం గణేష్ అన్నారు. ఆదివాసిని భయభ్రాంతులకు గురిచేసి చెయ్యని తప్పుకు ఒప్పుకునేటట్టు ప్రయత్నాలు చేస్తున్నారని ఇలాంటి చర్యలకు పాల్పడిన ఫారెస్ట్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం అటవీ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అటవీ శాఖ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తు హోరెత్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకొని కార్యాలయంలోనికి వేళ్లకుండా గేట్లను మూసి వేశారు. ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ%ౌ% ఆదిలాబాద్ రూరల్ మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన మేకల కాపరి మడావి రామకృష్ణని అటవీ జంతువును వేటారనే నేపథ్యంతో ఉదయం తీసుకువచ్చి నీరు ఆహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారన్నారు. అటవీని కాపాడకుండా అమాయక ఆదివాసులను పట్టుకుంటున్నారని ఆరోపించారు. అటవీ శాఖ అధికారితో పాటు ఎస్ఆర్ ను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసులపై చిరుత పులి, పెద్దపులి దాడి మరోవైపు ఫారెస్ట్ అధికారుల దాడులు జరుగుతున్నాయన్నారు. ఆదివాసుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై స్పందించి దీనికి సంబంధించిన ఫారెస్ట్ రేంజ్ డిఎఫ్ఓ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ఘటనపై ఎస్ఆర్ఓ గులాబ్ సింగ్ వివరణ ఇచ్చారు. సిరికొండ గ్రామానికి మేకల కాపరి నీలుగాయిని వేటారని తమకు అజ్ఞాత వ్యక్తి సమాచారం ఇచ్చారన్నారు. దాని ఆధారంగానే మడావి రామకృష్ణని విచారణ నిమిత్తం తీసుకువచ్చామన్నారు. విచారణలో జగన్నాథ్ అనే వ్యక్తి స్టేట్మెంట్ తీసుకున్నామని తెలిపారు. విచారణ సమయంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఆందోళనలు చేయడం సరికాదన్నారు. బలవంతంగా ఎవరిపై కూడా కేసులు నమోదు చేయమని స్పష్టం చేశారు. విచారణలో తప్పు చేసిన వారిపై చర్యలుంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్, కొల్లామ్ సంఘం రాష్ట్ర నాయకులు సోనేరావ్, జిల్లా విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు వరుణ్, రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు బుజంగ్ రావ్, మండల అధ్యక్షులు ముకుంద్, మడవి బాపూరావు, మేస్రం దినేష్ గేడం ఆనంద్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును
# పరిశీలించిన కలెక్టర్..




**ఆదిలాబాద్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భుక్తాపూర్ వార్డ్ నెంబర్ 44, 49 లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. నమోదు చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును పరిశీలించి గడువులోగా పూర్తి చేయాలని, రోజువారి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. నేటి వరకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేశారు, సర్వే సందర్భంగా యాప్ ద్వారా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహించకుండా ఈ నెలాఖరు లోగా సర్వే పూర్తయ్యేలా వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సివిఎన్ రాజు, సర్వేయర్ లు ఉన్నారు.

# పేకాట స్థావరాలపై దాడి.. ముగ్గురి అరెస్ట్..



**బెల్లంపల్లి, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల వారి పేట గ్రామ శివారులో చెట్ల పొదలలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడి చేశారు. ముగ్గురు వ్యక్తులు రెడ్ హ్యాం డెడ్గా దొరకగా ఐదుగురు పరారయ్యారు. ఘటనా స్థలంలో రూ. 7,650/-నగదును స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఎస్సై లచ్చన్న టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిసి, వారి పేట శివారులోని చెట్ల పొదలలో పేకాట స్థావరంపై దాడి చేశారు. పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఆకస్మికంగా దాడి చేయగా సోమగూడెం చెందిన కనుకుల తిరుపతి, బువ్వ గూడెం చెందిన నవనందుల వెంకటేష్, తంగళ్ళపల్లి చెందిన అక్కనపల్లి లక్ష్మి పతి పట్టుబడ్డారు. పోలీసుల రాకను గమనించిన గుండ్ల సంతోష్, పత్తిపాక ప్రవీణ్, ఎదుల తిరుపతి, గుండా రాజేందర్,సాయి అయ్యారు. విచారణ నిమిత్తం అరెస్ట్ అయిన నిందితులను కాసిపేట పోలీసులకు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు ఐకె రెడ్డి పరామర్శ



**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)** ఇటీవల మరణించిన కుటుంబాల సభ్యులను మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గురువారం పరామర్శించారు . నిర్మల్ పట్టణంలోని మయూరి హొటల్ యజమాని శివాజీ ,అలాగే వెంకటాపూర్ వార్డుకు చెందిన పిఏస్ హెచ్ వైస్ చైర్మన్ రాజారెడ్డి కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు . ఈయన వెంట నిర్మల్ మాజీ ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి , మాజీ ఏఎంసీ చైర్మన్ ముత్యంరెడ్డి ,మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ ,శ్రీకాంత్ యాదవ్ ,ఇస్మాయిల్ ,కౌన్సిలర్ శ్రీకాంత్ ,అల్లోల తిరుపతిరెడ్డి , మహేష్ రెడ్డి, నాలం శ్రీనివాస్ ,కౌన్సిలర్ శ్రీధర్ ,గజేందర్ తదితరులు ఉన్నారు.



## అమిత్ షా భేషరతుగా
# క్షమాపణ చెప్పాలి..
### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గణేష్

**ఆదిలాబాద్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)** పార్లమెంట్ లో దేశ హోం మంత్రి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ మహారాజ్ అన్నారు. దేశంలో అత్యుత్తమ స్థానంలో ఉండి, దేశ హోం శాఖ మంత్రిగా ఉన్న అమిత్ షా.. అంబేద్కర్ పేరు కంటే దేవుడి పేరును జపిస్తే ఏడు జన్మల స్వర్గం ప్రాప్తిస్తుందంటూ అంబేద్కర్ పేరును అవమానపరిచేలా మాట్లాడిన అమిత్ షా అంబేద్కర్ కు ఈ దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. ఈ దేశంలో బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇలా అనేక పార్టీలు అంబేద్కర్ అంతం కోసం ఉన్న శత్రువులేనని అన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాయడం వల్లే ఈ దేశంలో ఉన్న కోట్లాదిమంది బీసీ ఎస్సీ ఎస్టీలు అణగారిన కులాలకు మనుషులుగా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ దేశ రాజ్యాంగం దేవుడు ఇచ్చింది కాదని తమకు తాముగా ప్రజల చేత ప్రజల కొరకు రాసించుకున్న రాజ్యాంగమని పేర్కొనడం జరిగిందని అన్నారు.. ఈ మాట రాజ్యాంగం పార్లమెంటరీ వ్యవస్థ ఆమోదించబడిందని పేర్కొన్నారు. కోట్లాదిమందికి ఆరాధ్యుడు దేవుడు అంబేద్కర్ అని కనీసం మనుషులుగా గుర్తించలేని సమాజం నుండి మనుషులుగా గుర్తించి నేడు అనుభవిస్తున్న ఉద్యోగం ఉపాధి అదేవిధంగా ఈ జీవితాలు అన్నీ కూడా అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా పొందినవేనని పేర్కొన్నారు. వెంటనే అమిత్ షా భేషరతుగా క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా అమీత్ షా మాటలను సమర్థిస్తున్నట్లుగానే ఉన్నాయని, ఒకవేళ అంబేద్కర్ అవమానించిన అమీషా క్షమాపణ చెప్పని పక్షంలో ప్రజా సంఘాలు కుల సంఘాలు బహుజన పార్టీలను కలుపుకొని ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ గుడిహత్నూర్ మండల అధ్యక్షుడు బడుగు రాజేశ్వర్, ఆదిలాబాద్ అర్బన్ బాధ్యుడు తొంటీకూరి సంతోష్, జైనథ్ మండల బాధ్యుడు గొంటిముక్కుల ఓమన్న, పిచ్చోడ మండల బాధ్యుడు బడుగు భూమన్న ఉన్నారు.

# ఆదిలాబాద్ ఐద్వా ఆధ్వర్యంలో సుశీల గోపాలన్ వర్ధంతి



**ఆదిలాబాద్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)** పట్టణంలోని సుందరయ్య భవనంలో ఐద్వా ఆధ్వర్యంలో సుశీలా గోపాలన్ 23వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడారు. సుశీల గోపాలన్ కేరళ చిరయింకిల్ (1991) నుండి మూడుసార్లు పార్లమెంటు సభ్యురాలుగా ఎన్నికయ్యారన్నారు. కొన్ని సంవత్సరాలు కేరళ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారని, ముహమ్మాలోని చీరప్పంచిర అనే ప్రసిద్ధ కలరి కుటుంబంలో జన్మించిన ఆమె అలప్పుజా త్రివేంద్రంలో విద్యాభ్యాసం చేసి కమ్యూనిస్ట్ పార్టీలో చేరారని తెలిపారు. ఆమె 1952లో పార్టీ అనుభవజ్ఞుల్లో ఒకరైన ఎకె గోపాలన్ను వివాహం చేసుకుందని ఆయన అజ్ఞాతంలో ఉన్న సంవత్సరాల్లో ఆమె కలుసుకున్నారన్నారు. ఉద్యమ నిర్మాణంలో మహిళా అభ్యున్నతి కోసం వివక్షకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన దాంట్లో సమానత్వం కోసం బాధ్యతలు నిర్వహించిన అతికొద్ది మంది మహిళల్లో ఆమె ఒకరని గుర్తు చేశారు. కేరళలోని ఎల్డిఎఫ్ క్యాబినెట్లలో ఆమె మంత్రిగా ఉన్నారన్నారు. మహిళా హక్కుల సాధనకోసం పోరాటం నిర్వహించడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోవే శకుంతల, లంక జమున, నాయకులు ప్రభావతి, మంజుల, పంచపుల, విజయ, ఆరిఫా, లలిత పాల్గొన్నారు.



## అమిత్ షా దిష్టి బొమ్మ దహనం

**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**

రాజ్యసభ సభ్యుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా బుధవారం అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయటంపై గురువారం మాలమహానాడు ఆద్వర్యంలో నిరసన తెలిపి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా నాయకులు బొడ్డు లక్ష్మణ్, బత్తుల రంజిత్, కుంటోల్ల వెంకటస్వామిలు మాట్లాడారు. భారత దేశంలో అంటరాని బ్రతుకులకు ఒక వెలుగు నిచ్చిన దేవుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ కృషి వలన మాత్రమే మా అంటరానితనం రూపుమాపబడిందని అన్నారు. అందువలన అంబేద్కర్ గారు మా దేవుడని అంబేద్కర్ గారిని అవమానిస్తే ఉరుకోబోమని హెచ్చరించారు. అంతేకాదు ఈ దేశంలోని సకల దేవాలయాలకు, మసీదు,చర్చి,ఇతర ఆలయాలకు రాజ్యాంగం రూపంలో రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కరేనని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం రచించి ప్రపంచ వ్యాప్తంగా విగ్రహారాధన కాబడుతూ,ప్రపంచ మేదావిగా కొనియాడబడు తున్న ఎకైకై వ్యక్తి అంబేద్కరేనని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి ని కేవలం ఒక కేంద్ర రక్షణ మంత్రి అయిన అమిత్ షా మతోన్మాదంతొ వ్యవహరిస్తూ " అంబేద్కర్... అంబేద్కర్... అంబేద్కర్... అంబేద్కర్... అంటూ అనటం ప్యాషన్ అయిపోయిందని,ఎదైనా దేవున్ని జపిస్తే స్వర్గం ప్రాప్తి లబిస్తుంది అనటం సిగ్గుచేటని అన్నారు... ప్రపంచ వ్యాపితంగా ఆరాధించబడుతున్న వ్యక్తి దేవుడు కాక ఇంకేం అవుతడని ప్రశ్నించారు. ఇకపై అమిత్ షా లాంటి కులోన్మాద, మతోన్మాద శక్తులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రవర్తించాలని లేదంటే మీకు చేదు అనుభవాలు తప్పవని హెచ్చరించారు. అమిత్ షాను కేబినెట్ నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీకి దేశావ్యపితంగా గుణపాఠం చెప్తామని అన్నారు. కార్యక్రమంలో గడపాలె ప్రభాకర్,డి. లక్ష్మణ్,పురుశోత్తం,ఆకుల రమేశ్,కొంతం గణేష్,ఎరోల్ల శ్రీనివాస్,పులి అశోక్,అడ్డిగ భోసు,మాధస్తు భూమేశ్,కోట రాము తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**

ఈనెల 20న సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు .బస్సుల సమయపాలన ,అదనపు ట్రిప్పుల అవసరం తదితర సమస్యలపై నేరుగా డిపో మేనేజర్ తో మాట్లాడవచ్చని ఆమె పేర్కొన్నారు. సమస్యలు వివరించడానికి 9959226003 మొబైల్ నెంబర్ పై కాల్ చేయవచ్చని ప్రతిమారెడ్డి పేర్కొన్నారు

# జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలి







**మంచిర్యాల, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**

సి.ఎం. కప్ -2024 పోటీలలో భాగంగా కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు పోటీలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి కీర్తి రాజ్ వీరు, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి హాజరై క్రీడాకారులతో చదరంగం పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సి.ఎం. కప్ -2024 పోటీలను జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఈ నెల 27వ తేదీ నుండి జనవరి 2, 2025 వరకు రాష్ట్ర స్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. శిక్షకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### రహదారిపై వినూత్న నిరసన..

## పదవ రోజుకు చేరుకున్న సమగ్ర సమ్మె



**ఆదిలాబాద్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**

విద్యాభివృద్ధికి తోడ్పడుతూ భావి భారత పౌరుల తీర్చిదిద్దటంలో కీలకపాత్ర పోషిస్తున్న తమ న్యాయమైన సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రియాంక ఆరోపించారు. కలెక్టరేట్ ఎదుట కొనసాగు తున్న సమగ్ర ఉద్యోగుల సమ్మె గురువారం పదవ రోజు చేరుకుంది. సమ్మెలో భాగంగా పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్ లో రహదారిపై పుస్తక పఠనం చేసి వినూత్న నిరసన తెలిపారు. రహదారిని తరగతిగదిగా మార్చి పుస్తక పఠనం చేశారు. ముందుగా ప్రతిజ్ఞ చేసి బోధన చేపట్టారు. సీఎం ఇచ్చిన హామీల నెరవేర్చాలంటూ నినాదాలతో హెూరెత్తించారు. దీక్ష శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిరణ్ సందర్శించారు. తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులది ఆకలి పోరాటమని మల్లేష్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టింపులను వదిలి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇలానే మోసం చేశాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసే ప్రయత్నం చేస్తే అదే గతి పడుతుందని హెచ్చరించారు. అలాగే సిపిఎస్ యూనియన్ రాష్ట్ర నేతలు తిరుమలరెడ్డి చిన్నారెడ్డి, సత్యనారాయణ, పి ఆర్ టి యు మాజీ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, దరట్ల జీవన్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పార్ధసారథి కేశవ్, ప్రశాంత్ రెడ్డి ఉన్నారు.

### 50 శాతం నగదు చెల్లించని

## వారిపై కేసు నమోదు

**అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**



2022-23 సంవత్సరం రబీ సీజన్‌కు సంబంధించి వేలంలో ధాన్యం కోటాను దక్కించుకున్న రైస్ మిల్లర్లు కనీసం 50 శాతం నగదు చెల్లించని వారిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 సంవత్సరం రబీ సీజన్లో జిల్లాలోని రైస్ మిల్లర్లు 63 వేల 144 మెట్రిక్ టన్నుల ధాన్యంకు వేలం పాడుకోవడం జరిగిందని, ఈ నెల 18వ తేదీ వరకు 16 శాతంతో 10 వేల 268 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే అందించడం జరిగిందని, ఇంకా 52 వేల 876 మెట్రిక్ టన్నులు బకాయి ఉన్నారని, లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లాలోని 23 రైస్ మిల్లర్లు వేలం సంబంధిత నగదు, నిర్దేశిత లక్ష్యం కనీసం 50 శాతం పూర్తి చేయని పక్షంలో ఈ నెల 21వ తేదీ శనివారం సంబంధిత మిల్లర్లు, పూచికత్తు ఉన్న వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 103 కోట్ల రూపాయల ధాన్యం బకాయి ఉన్నారని, ఈ తక్షణమే స్పందించాలన్నారు.



## మొరం మట్టి కోసం గుట్ట మాయం..

- గండి కొడుతున్నా.. గంతలా?
- తవ్వకాలను పట్టించుకోని అధికారులు
- అనుమతులు లేకుండానే గ్రావెల్ తరలింపు
- మట్టి తరలిపోతున్నా కన్నెత్తి చూడని అధికారులు
- పగలు, రాత్రుళ్లు తవ్వకాలతో తరిగిపోతోన్న మొరం
- ముథోల్‌లో రెచ్చిపోతున్న మట్టిమాఫియా

**ముథోల్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా మొరం అక్రమ తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. మైనింగ్ శాఖ పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ నిద్ర మత్తులో ఉండటంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా మట్టి మొరం అక్రమ క్వారీ జోరు అందుకుంది. అధిక సంఖ్యలో టిప్పర్ తరలి వెళ్తున్న సమాచారం మేరకు సదర అధికారులు ఒకటి రెండు టిప్పర్లను పట్టుకోవడం అలవాటుగా మారింది. ముథోల్ మండల కేంద్రంతో పాటు మచ్కల్, బ్రహ్మం గావ్, రూవ్వి గ్రామంలో అక్రమ మొరం దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. మండలంలో మొరం రవాణాకు ఆయా శాఖల అనుమతులు లేకున్నా దర్జాగా అక్రమ రవాణా కొనసాగుతోంది. ముథోల్ -బాసర రహదారిపై ప్రతి రోజు 24 గంటలు మొరం ముథోల్ మండలం నుండి బాసర్‌తో పాటు నిజామాబాద్ జిల్లాలోని ఎంచ, పకిరబాద్, బోధన్ మండలానికి తరలిస్తున్నారు. అక్రమ మొరంపై పోలీస్ రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మైనింగ్ శాఖ అధికారులుకు ఫిర్యాదు చేసిన తనిఖీ చేయడం లేదన్న విమ ర్శలున్నాయి. కొందరు అధికారులు సైతం మామూళ్ల బాని సై అక్రమ దందాను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపి స్తున్నారు. తరోడా గ్రామానికి చెందిన అల్తాఫ్ అతి వేగంతో టిప్పర్ నడుపుతూ అదుపు తప్పి గత 15 రోజుల క్రితం గురుకుల గిరిజన సంక్షేమ కళాశాల ముందు రోడ్డుకు పక్కన ఢీకొని బోల్తా పడటంతో మృతి చెందారు. ఈ ముథోల్ ప్రాంతం నుంచి ఎర్ర మట్టి తోపాటు మొరమును సైతం వివిధ ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ అనుమతులను తుంగలో తొక్కి కొందరు స్థానిక నాయకులు ఒక్కొక్క టిప్పర్ 15 వేల వరకు విక్ర యించి సొమ్ము చేసుకుంటున్నారు. అయినప్పటికీ సదర్ అధి కారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. పోలీ స్ స్టేషన్ ముందు నుంచి అధిక సంఖ్యలో టిప్పర్ వెళుతున్న పట్టించుకోని వారు కరువయ్యారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. స్థానిక నాయకులు అధికారుల పెత్తనం చెలయిస్తూ ఈ వ్యాపారం జోరు అందుకుంది. మచ్కల్ గ్రామంలో గుట్ట సైతం కర్పూరంలా కరిగిపోతున్న అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. గతంలో అటవీ శాఖ ఆధీనం లో టేకు మొక్కలు పెంచిన నరికి వేత గురవుతున్నాయి. ఫారెస్ట్ అధికారులు టేకు మొక్కలను నరికి వేస్తున్నప్పటికీ పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. మొరం అక్రమంగా తరలింపు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మల్లేష్ 'ప్రభాతసమాచారం'కు తెలిపారు.





# సమగ్ర మాస్టర్ ప్లాన్ కోసం డ్రోన్ ఏరియల్ సర్వే

**మంచిర్యాల, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0 పథకంలో ఎంపికైనందున ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ఏరియల్ సర్వే నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్-వరంగల్తో కలిసి డ్రోన్ ఏరియల్ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని నివాస, వాణిజ్య, వ్యవసాయ భూముల గుర్తింపు, అభివృద్ధి, ఇతర అంశాల పరిశీలన కొరకు డ్రోన్ ఏరియల్ సర్వే నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని మున్సిపాలిటీలు వేగంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా అమృత్ 2.0 సంబంధించి నివేదిక అందిన అనంతరం తదనుగుణంగా మాస్టర్ ప్లాన్లో మార్పులు చేసి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్గా మార్చేందుకు ప్రతిపాదనలు ఉన్నందున డ్రోన్ ఏరియల్ సర్వే ద్వారా భూముల సమాచారం సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి రౌఫఖాన్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కీర్తి రాజీవ్రు, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, జిల్లా టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రుణాల పంపిణీతో పాటు రికవరీ చేయాలి






**ఆదిలాబాద్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
గురువారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిసి, డిఎల్ ఆర్సి మీటింగ్ వార్షిక క్రెడిట్ టార్గెట్ అచీవ్ మెంట్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకు లింకేజినా ద్వారా అర్హత కలిగిన సంఘాలకు టార్గెట్ ప్రకారం రుణాలను అందించాలని, జిల్లా లక్ష్యాలను సాధించాలని అన్నారు. అదే విధంగా రుణాల పంపిణీతో పాటు రికవరీ వంద శాతం చేయాలని, క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని అన్నారు. జిల్లాలో విజయ పాల అమ్మకాలు విస్తృత పరిచే దిశగా, ప్రయోగాత్మకంగా 500 మంది పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ మహిళా సభ్యుల విజయసఖి పేర విజయ పాలు, పాల ఉత్పత్తుల విక్రయం చేపట్టే ప్రతిపాదన విజయ డి.డి. మధుసూదన్ ప్రతిపాదించగా ఈ ప్రతిపాదనను జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ద్వారా ఆసక్తి గల మహిళా సభ్యులు 100 మందికి తొలుత ప్రతిపాదించిన రూ. 25000/- రుణాన్ని ఇవ్వడానికి అంగీకరించారు. అలాగే మండల కేంద్రాల్లో, మహిళా సభ్యులతో ఈ విజయపాల అమ్మకాలు చేపట్టాలని సాయన్నను జిల్లా పాలనాధికారి ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియా, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్, ఆర్ ఎం టిజిబి ప్రభుదాస్, నాబార్డ్ అబ్దుల్ రవుఫ్, సంబంధిత అధికారులు, వివిధ బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.



## మార్కెట్ ప్రాంతాలలో పార్కింగ్
# ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని మార్కెట్ ప్రాంతాలలో పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం మున్సిపల్, పోలీస్ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పార్కింగ్ కూరగాయలు, పండ్లు, పూలు, ఇతర వీధి వ్యాపారస్తులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాన్ని చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగి విధంగా రోడ్లపై వ్యాపారాన్ని నిర్వహించరాదన్నారు. పట్టణంలో పార్కింగ్ సమస్య అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, పార్కింగ్ సమస్యను తీర్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. షాపింగ్ మాల్, ఇతర వ్యాపార సముదాయాలలో వారి వారి పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీధి వ్యాపారస్తులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాలు చేసుకోవాలని తెలిపారు. చేపల మార్కెట్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మెప్మా పిడి సుభాష్, పోలీస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి మండలంలో
# పులి సంచారం
### భయాందోళనలో స్థానికులు..

**మందమర్రి, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
మందమర్రి మండలంలో పులి సంచారం చేస్తుండటంతో మండల వాసులు భయాందోళన చెందుతున్నారు. ఇటీవల అందుగుల పేట గ్రామశివారులో రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం చేల వద్దకు వెళ్లగా పులి గాండ్రింపులు విని రైతులు భయపడి ఇంటికి తిరిగి వచ్చినట్లు సమాచారం. బుధవారం పాత మంచిర్యాల సెక్షన్ పరిధిలోని సఫారీ రోడ్ మీద కెమెరాకు పులి చిత్రం ట్రాప్ అయిందని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. పులి పాదముద్రలు సేకరణ కూడా జరిగిందని, అది ఆడ పులిగా గుర్తించినట్లు తెలిపారు. కాగా పులి అందుగుల పేట నుండి పాత మంచిర్యాల సెక్షన్ పరిధిలోని బొక్కల గుట్ట, తిమ్మాపూర్, పాత మంచిర్యాల మీదగా ముల్కల్ల బీట్ ప్రాంతంలో సంచరిస్తుందని తెలిపారు. ముల్కల్ల చుట్టుపక్కల ప్రజలు, మేకల కాపరులు, పశువుల కాపరులు అటు వైపు వెళ్లవద్దని, కరెంట్ తీగలు అమర్చవద్దని హెచ్చరిస్తున్నారు.



**ఉట్నూర్, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ఐటీడీఏ పరిధిలోని అన్ని ఆశ్రమాల్లో విధులు నిర్వర్తిస్తున్న సీఆర్టీలకు

## సీఆర్టీలకు జీతాలు
# చెల్లించడం లేదని వినూత్న నిరసన

ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని ఐటీడీఏ ముందు సమ్మె చేస్తున్న సీఆర్టీలు గురువారం వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఆర్టీల సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దులాల్ మాట్లాడుతూ జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా వినూత్నంగా ఆలోచించి విరాళాలను సేకరణ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. పెండింగ్ లో ఉన్న 5 నెలల వేతనాలు, 6 నెలల ఏరియర్స్ వెంటనే రిలీజ్ చేసి, ప్రతి నెల నెల 1న జీతాలు చెల్లించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్టీ నాయకులు పాల్గొన్నారు.

## వన్యప్రాణులకు ఇబ్బంది కలగకుండా
# పనులు పూర్తి చేయండి
### డీఎఫ్ఓ నీరజ్ కుమార్



**వాంకిడి, డిసెంబర్ 19 (ప్రభాత సమాచారం)**
వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా ఏకో బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని డీఎఫ్ వో నీరజ్ కుమార్ నేషనల్ హైవే అధికారులకు కోరారు. గురువారం మండలంలోని గోయగాం గ్రామ శివారులో నిర్మించిన ఏకో బ్రిడ్జిని నేషనల్ హైవే అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఏకో బ్రిడ్జి పై నిర్మాణానికి అను గుణంగా ఎత్తు లేకపోవడంతో వన్యప్రాణుల రాకపోకలకు అనువుగా లేదని, ఏకో బ్రిడ్జి పై నిర్మాణానికి సమానంగా గుంతలు లేకుండా పనులు పూర్తి చేయాలని నేషనల్ హైవే అధికారులను ఆయన కోరారు.